క్లుప్తంగా

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంవీఐ రఫీ

కందుకూరు: వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలుంటాయని కందుకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే ఎండీ రఫీ అన్నారు. 35వ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని టీఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నుంచి ఏరియా హాస్పిటల్ వరకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ ఎస్సై హనీఫ్ మాట్లాడుతూ డ్రైవర్లు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దన్నారు. ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, డైరెక్టర్స్ జి. బాలభాస్కరరావు, నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహంల్, హమీద్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

గుడ్లూరు ఎస్సైగా లక్ష్మణరావు



ఎస్సైగా లక్ష్మణరావు

గుడ్లూరు: స్థానిక ఎస్సైగా బి.లక్ష్మణరావు స్థానిక గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ప్రసాదరెడ్డి అనుమసముద్రంపేట పీఎస్‌కు బదిలీ కాగా.. నెల్లూరు రూరల్ పీఎస్‌గా ఎస్సైగా పనిచేస్తున్న లక్ష్మణరావును గుడ్లూరుకు బదిలీ చేశారు.

సచివాలయాలు తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



బదేవారిపాలెంలో సూచనలు ఇస్తున్న సబ్ కలెక్టర్ విద్యాధరి

వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం, నూకవరం, పోకూరు సచివాలయాలను గురువారం కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ఆకస్మాత్తు తనిఖీ చేశారు. కులగణన సర్వే వేగవంతం చేయాలన్నారు. సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ రఫీక్ అహ్మద్, ఆర్ఐ నరసయ్య ఉన్నారు.

రేపటి నుంచి సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు

లింగసముద్రం: నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాలకు ఈ నెల 27 నుంచి సచివాలయాల్లో లబ్ధిదారుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేస్తామని తహసీల్దార్ టి.ప్రసాద్ గురువారం తెలియజేశారు. 19 లేఅవుట్లలో 738 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పారు.

ట్యాబ్‌ల అందజేత



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న హెచ్ఎం, నాయకులు

సీఎస్‌పురం (పామూరు): విద్యావ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న పోటీతత్వం, ఆధునిక పరిజ్ఞానం వినియోగించుకుని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ పొందాలని వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బజాజ్ బుజ్జి, సర్పంచ్ షేక్.ఖాదర్‌బీ అన్నారు. గురువారం కోవిలంపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం బి.శివప్రసాదాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. గోను రాజశేఖర్, నాగూర్, అంగిరేకుల శ్రీను, డోల తిరుపతయ్య, కాశయ్య, ఉపాధ్యాయులు సునీత, ప్రసాదు, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఆడుదాం ఆంధ్ర



సింగరాయకొండ: ఖోఖోలో ఫైనల్‌కు చేరిన జరుగుమల్లి పురుషుల జట్టు

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి ఆడుదాం- ఆంధ్ర క్రీడల పోటీలు రెండో రోజు గురువారం పోటాపోటీగా జరిగాయి. విజేతలకు ఈనెల 28వ తేదీన బహుమతి ప్రదానం చేయనున్నట్లు ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కోఆర్డినేటర్ టి. అశోక్ బాబు తెలిపారు.

జోరుగా కులగణన సర్వే

హనుమంతునిపాడు: కులగణన సర్వే జోరుగా కొనసాగుతోంది. గురువారం ఏఓ క్రిష్ణారావు, ఐఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి శ్రావణ సంధ్య, సీతారాంపురం, తిమ్మారెడ్డిపల్లి, వేములపాడు, హనుమంతునిపాడు, ముప్పాళ్లపాడుల్లో జరుగుతున్న సర్వే పరిశీలించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటే కీలకం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్



మర్రిపూడి బస్టాండ్ సెంటర్లో విద్యార్థులతో మానవహారం

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ఈఆర్ఓ నారదముని సూచన

కనిగిరి రూరల్: ప్రతి ఒక్కరు జాతీయ జెండాను గౌరవించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా, జాతీయ గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం 1971 పై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఎంఈఓ జి. సంజీవి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు, కౌన్సిలర్లు దేవరాజ్, దాసరి మురళి, మంద్రు రమేష్, నవకుమార్, పల్లాకోటి రత్నం, నర్సింహరావు, బాషా పాల్గొన్నారు.

సింగరాయకొండ: ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈఆర్ఓ బి.నారదముని సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులకు నూతన ఓటరు కార్డులు అందజేశారు. వృద్ధులైన ఓటర్లను సన్మానించారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ సీహెచ్ ఉష, డీటీ తన్నీరు వెంకటేశ్వరరావు, ఎంఈఓ బి.శివన్నారాయణ, ఏఎస్ఓ శ్రీనివాసరావు, ఆర్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండల కేంద్రంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి మండల కాంప్లెక్స్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మండల కాంప్లెక్స్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ సింగారావు, ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

పొన్నలూరు: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని ఉప తహసీల్దార్ స్రవంతి సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పొన్నలూరులో గురువారం తహసీల్దార్ కార్యాలయం దగ్గర అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్ పుల్లయ్యను ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, చిడిపోతు రమేష్, ఆర్ఐ రాజు, వీఆర్వోలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

మర్రిపూడి: ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ హరిబాబు సూచించారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుంచి ర్యాలీని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ప్రారంభించారు. సీనియర్ సిటిజన్ పువ్వాడ వెంకటేశ్వర్లును సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ కె.భాస్కర్, డీటీ భూపతి పాల్గొన్నారు.

పామూరు: ఓటు అవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించి ఓటు హక్కును వినియోగించుకోవాలని జీహెచ్ఎస్ హెచ్ఎం యం.రామస్వామి, రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పాలుగుళ్ల పురుషోత్తం రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రమైన పామూరులో ఓటు ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. వీఆర్‌వోలు షేక్.ఖాజారఫీ, ఆర్.సుధాకర్ రెడ్డి, తోటా మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ఓటు వజ్రాయుధంతో సమానమని డిప్యూటీ తహసీల్దార్ సలోమి అన్నారు. సీఎస్‌పురంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. డీటీ సలోమి, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, మాలకొండయ్య, వీఆర్ఏలు, ఓటర్లు పాల్గొన్నారు.

ఉలవపాడు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీఓ విజయ అన్నారు. స్థానిక అంబేడ్కర్ ఆడిటోరియం వద్ద మాట్లాడారు. మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. డీటీ వీరయ్య, ఎంఈఓ ప్రసాదరావు, రమణయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రం హనుమంతునిపాడులో గురువారం ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ కె.లలిత, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంఈఓ జి.పెద్దిరాజు, హెచ్ఎం జీవీ సురేష్‌బాబు, ఏఓ క్రిష్ణారావు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు. ఎంఈఓ మల్లికార్జునరావు, డీటీ హుసేనయ్య, నరసయ్య పాల్గొన్నారు.

పీసీపల్లి: ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పెదయిర్లపాడు ఆధ్వర్యంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంఈఓలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

లింగసముద్రం: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దార్ టి.ప్రసాద్ చెప్పారు. కేఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం యు.మాధవరావు, పిచ్చపాటి తిరుపతిరెడ్డి, ఏపీఓ సమీర్ బాషా పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యు ఏసీ ప్రిన్సిపాల్ రవి కుమార్, బృందం పాల్గొన్నారు.



కొండపిలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు



పొన్నలూరులో సీనియర్ ఓటర్ పుల్లయ్యను సన్మానిస్తున్న అధికారులు



సింగరాయకొండలో యువకునికి ఓటరు కార్డు అందిస్తున్న ఈఆర్ఓ నారదముని



పీసీపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



వలేటివారిపాలెం: అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



లింగసముద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



పామూరులో ర్యాలీ



సీఎస్‌పురంలో ర్యాలీ చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సలోమి, ఓటర్లు



కందుకూరు టీఆర్ఆర్ కళాశాలలో..

పలువురు నేతలను కలిసిన దద్దాల



దద్దాల నారాయణను సన్మానిస్తున్న ఎంపీపీ ప్రకాశం, పార్టీ నేతలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సమన్వయంతో ముందుకు అడుగులు వేస్తున్నారు. గురువారం పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులను, సీనియర్ నాయకులను, ముఖ్యనేతలను కలిసి వారి ఆశీస్సులు కోరారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపు నిచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, రాజాల ఆదిరెడ్డి, మరికొందరు నేతలను, పలు శాఖల అధికారులను కలిశారు. డాక్టర్ దద్దాల నారాయణను పలువురు నేతలను సన్మానించారు. అనంతరం ఆయన కూడా వారిని సన్మానించారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, రామన తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, కటికల వెంకట రత్నం, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి ఉన్నారు.

దశదిన కర్మకు హాజరైన మంత్రి సురేష్



పెదకోటయ్య చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

పొన్నలూరు: మండలంలోని మంగపతివారిపాలెం గ్రామంలో గురువారం వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ నాయకుడు పెరుగు కోటేశ్వరరావు తండ్రి పెద కోటయ్య దశదిన కర్మకు మంత్రి ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెదకోటయ్య చిత్ర పటానికి మంత్రి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సిరిగిరి గోపాల్‌రెడ్డి, మన్నెం రవణయ్య, చేవూరి పద్మనాభ రెడ్డి, పల్లపోతు రమేష్, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, గుత్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన మంత్రి సురేష్



బాధితురాలుకు చెక్కు అందజేస్తున్న మంత్రి సురేష్

పొన్నలూరు: మండలంలోని బోగనంపాడు పంచాయతీ చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన పిల్లి మనీషాకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 10 లక్షల చెక్కును పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం అందజేశారు. మనీషా కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చెన్నైలోని ప్రైవేట్ వైద్యశాల్లో మెరుగైన చికిత్స పొందాల్సి వచ్చింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో బాధితురాలు మంత్రి సురేష్‌కు సమస్యను విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి సురేష్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు వెళ్లి సమస్యను వివరించడంతో నగదును మంజూరు చేశారు. మనీషా కుటుంబ సభ్యులు సీఎం కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

క్షతగాత్రుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



క్షతగాత్రునికి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న హుసేన్ రెడ్డి

పామూరు: మండల కేంద్రమైన పామూరు డీవీ పాలెంకు చెందిన బొజ్జ దేవదాస్‌ను ఇటీవల ఆటో ఢీకొట్టగా ఒంగోలులో చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రుడు తలకు తీవ్రగాయాలు కావడంతో బ్రెయిన్ సర్జరీ చేయాల్సివస్తుందని డాక్టర్లు సూచించారు. దీంతో క్షతగాత్రుని కుటుంబ సభ్యులకు గురువారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ రాచూరి ఏలియా, జయకుమార్, చార్లెస్, చిన్న, మనోజ్, మరియదాస్, పాలేటి ప్రేమ్, చల్లా శివయ్య, ఎలికా అచ్చయ్య ఉన్నారు.

క్రీడల్లో రాణించాలి



ఖోఖోలో తలపడుతున్న బాలికలు



రసవత్తరంగా సాగుతున్న కబడ్డీ మ్యాచ్

కనిగిరి రూరల్: క్రీడల్లో రాణించి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు అన్నారు. ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ ప్రసంగించారు. ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, తహసీల్దార్ లక్ష్మణరావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఎంఈఓలు యు. నారాయణరెడ్డి, జి. సంజీవి, ఖోఖో సంఘ జిల్లా కార్యదర్శి బి. కాశీ విశ్వనాథ రెడ్డి, దాసరి మురళి, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, సీడీపీఓ సరోజని, ధర్మ తేజ, రజిని, పీడీలు పాల్గొన్నారు.



విజేతలతో జేసీ కె. శ్రీనివాసులు, ఆర్డీఓ జాన్ ఇర్విన్, ఎంపీపీ ప్రకాశం, అధికారులు

ఉత్సాహంగా సాగిన క్రీడలు

పురుషుల విభాగంలో ఐదు అంశాలు, మహిళల విభాగంలో ఐదు అంశాల్లో క్రీడలు జరిగాయి. నియోజకవర్గ క్రీడా కోఆర్డినేటర్ కాశీ విశ్వనాథరెడ్డి, ఎంఈఓ జి. సంజీవి, పీడీలు, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న జేసీ శ్రీనివాసులు, ఆర్డీఓ జాన్ ఇర్విన్

కనిగిరి రూరల్: ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం తహసీల్దార్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీపీ ప్రకాశం, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, సీడీపీఓ సరోజని, ఎంఈఓ జి. సంజీవి, సీఐ శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దేశాభివృద్ధే మోదీ సంకల్పం



పొన్నలూరులో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు రెబియా

పొన్నలూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పం అభివృద్ధి చెందిన భారతదేశమని అరుణాచల్‌ప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు నాభం రెబియా పేర్కొన్నారు. పొన్నలూరులో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెబియా మాట్లాడుతూ.. భారతదేశం అన్ని రంగాల్లో వృద్ధి చెందాలని, పేదరికం నిర్మూలన కోసం ప్రధాన మంత్రి మోదీ నిరంతరం పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకరన్, ప్రకాశం, బాపట్ల జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి, పీవీ కృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పెరికా లక్ష్మణ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మాదాల నరేష్, ఈదర మోహన్, కొండపి విశ్వేశ్వరరావు, బాలకోటయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

గుడ్లూరు: పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఎంఈఓ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎంఆర్సీ భవనంలో కుకింగ్ ఏజెంట్లు, శానిటరీ వర్కర్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. సీఆర్పీలు పాల్గొన్నారు.

వృత్తిపై అంకితభావం ఉండాలి

పామూరు: వృత్తిలో అంకితభావంతో పని చేసిన వ్యక్తి ఎస్సై కె.సురేష్ యాదవ్ అని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పామూరు ఎస్సైగా పనిచేస్తూ పదోన్నతిపై సీఐగా బదిలీపై గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లిన కె.సురేష్ యాదవ్‌ను గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. షేక్ సెంట్రింగ్ దావూద్ బాషా, యాదాల వెంకట సాయికిరణ్, పువ్వాడి రాంబాబు, దరిశి రాము, జి.గోవిందయ్య, కొత్తూరి రవిబాబు, చెనికల శ్రీనివాసులు, చల్లా శివయ్య, బారా షరీఫ్, రాధాక్రిష్ణ యాదవ్, మితికాల నారాయణ, ఆకుపాటి వెంకటేష్, షేక్ హాజీగాస్, చింతంరెడ్డి బాలిరెడ్డి, కోడూరి రామసుబ్బారెడ్డి, మన్నేపల్లి విజయ్‌శేఖర్, దేవనబోయిన సుబ్బయ్య, నాగరాజు, వెంకట్రావు, సూరిపోగు మాల్యాద్రి, చినహాజీ, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.


అభివృద్ధి పనుల పరిశీలన



పకీరుపాలెంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన రాఘవరెడ్డి

సింగరాయకొండ: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి గురువారం మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట రాఘవరెడ్డికి కలికవాయ ఫ్లైఓవర్ వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు స్వాగతం పలికారు. కలికవాయ గ్రామంలో మాగుంట సొంత నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి ధన్యవాదాలు తెలిపారు. వరాహలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. రూ.14 లక్షలతో మెట్ల మార్గంలో నిర్మిస్తున్న రేకుల షెడ్, సోమరాజుపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద కుంట అభివృద్ధి పనులను పరిశీలించారు. పకీరుపాలెంలో మాగుంట చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కుట్టుశిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, షేక్ నాసిర్, యన్నాబత్తిన కార్తీక్, శెట్టి శంకరరెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న డీఈ శ్రీకాంత్, ఏఈ జిలానీ

పామూరు: విద్యుత్ ఉద్యోగుల సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని విద్యుత్ శాఖ పామూరు డీఈ టి.శ్రీకాంత్ అన్నారు. స్థానిక సబ్‌స్టేషన్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్-128 డైరీ, క్యాలెండర్‌ను డీఈ శ్రీకాంత్, ఏఈ జిలానీ, సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. వై.వెంకటయ్య, నాగరాజు, ఎస్ఎండీ లతీఫ్, షేక్ కాలేషా, వెంకటేశ్వరరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.